ప్రజాశక్తి
మంగళవారం 15 ఆగష్టు 2023 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల

అభివృద్ధి ఫలాలు ఏవీ?

- ఐదేళ్లూ సంక్షేమ ఎజెండాతోనే పాలన
- వెలిగొండ ప్రాజెక్టుపై ఇప్పటికీ సందిగ్ధం
- పరిశ్రమల జాడే లేని దైన్యం..
- జిల్లా విభజన జరిగినా పాలనా సౌలభ్యం ఎండమావే..



స్వాతంత్ర్య వేడుకలకు సిద్ధమైన పోలీస్‌పెరేడ్ గ్రౌండ్స్

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

వైసిపి ప్రభుత్వం వచ్చాక ఐదు స్వాతంత్ర్య దినోత్సవాలు జరిగినట్లే.. ఐదేళ్లుగా మంత్రి సందేశం ఒక్కటే.. సంక్షేమ పథకాల లబ్ధిదారులకు చేసిన సాయం ఎంతనేది చదవడమే.. ఇది తప్ప ఏమీ జరిగినట్లు కూడా ఆధారాలు లేవు. జిల్లాలో ఐదేళ్లూ నవరత్నాల పేరుతో చేపట్టిన సంక్షేమ పథకాల గురించి చెప్పడమే.. అభివృద్ధి ఎజెండా నీరుగారింది. సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా సమానంగా సాగాల్సిన తరుణంలో ఒకే ఎజెండా ఇప్పటివరకూ నడిచింది. అదే రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతగా ఉంది. జిల్లా విభజన జరిగింది. పాలనా సౌలభ్యం కోసం అని విభజన చేసినా దాని ఫలాలు అందలేదు. ఇప్పటికీ జిల్లా విభజన అసంపూర్తి ఎజెండాగానే మిగిలి పోయింది. దానిపై మార్పులు, చేర్పులు మళ్లీ హామీల రూపంలో తెరపైకి వచ్చాయి. ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. దూరంగా ఉన్న ప్రాంతాలు అక్కడే ఉండగా.. దగ్గరగా ఉన్న నియోజక వర్గాలు జిల్లా కేంద్రానికి దూరంగా నెట్టబడ్డాయి. దీంతో అధికారంలోకి వచ్చాక మళ్లీ ▶ 2లో

రెండు రైళ్లలో దొంగలు హల్‌చల్

బంగారం, డబ్బు దోపిడీ

▲ 3లో

తాడేపల్లికి చేరిన చీరాల, పర్చూరు పంచాయితీ

▲ మెయిన్ 6లో

అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకున్న వారికే మద్దతు

▲ మెయిన్ 6లో







అభివృద్ధి ఫలాలు ఏవీ?

(మొదటిపేజీ తరువాయి)

హేతుబద్ధమైన విభజన చేస్తామని ప్రతిపక్షం ప్రకటించింది. ఇవన్నీ ప్రజల ఆకాంక్షల నుంచి పుట్టినవే.. ఇక అభివృద్ధి పార్శ్వం పూర్తిగా కనుమరుగైంది. ప్రతిపాదిత ప్రాజెక్టులన్నీ మరుగున పడ్డాయి. జిల్లాకు ఆయువుపట్టుగా ఉన్న వెలుగొండపై ఇప్పటికీ సందిగ్ధమే నెలకొంది. ఐదేళ్లుగా దీన్ని ప్రారంభించే గడువు వాయిదాలు పడుతూనే వచ్చింది. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే దీన్ని ప్రారంభిస్తామని సిఎం చెప్పారు. ఆచరణలో సాధ్యం కాలేదు. వాయిదాలకే పరిమితమైంది. సెప్టెంబరులో దీన్ని ప్రారంభిస్తామని గతేడాది ప్రకటించారు. ఇప్పటికీ నిర్వాసితులకు ప్యాకేజీలు ఇవ్వలేదు. జాబితాలే పూర్తి కాలేదు. సొరంగాల పనులు కూడా పూర్తికాలేదు. వచ్చే నెలలో దీన్ని ప్రారంభించడమంటే నిజమేనా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. జరగాల్సినవి చాలా ఉన్నాయి. కనీసం రూ.1500 కోట్లు నిర్వాసితుల కోసం కేటాయించాలి. అది జరగకుండా వచ్చే నెలలో దీన్ని ప్రారంభం చేయడం అసాధ్యం. ఈ నెలలోనే నిర్వాసితులకు ప్యాకేజీలు ఇచ్చినట్లయితే ఆశలు ఉండేవి. మొదటి సొరంగం ద్వారా రెండో సొరంగం పనులు చేపట్టారు. ఈ పనులు కూడా పూర్తి కాలేదు. ఇక గుండ్లకమ్మ ప్రాజెక్టు నిర్వహణ లోపాలతో గేట్లు దెబ్బతినిపోయాయి. ఈ ఏడాది నీటి నిల్వ ప్రశ్నార్థకమైంది. ఏడాది నుంచీ దీని మరమ్మతులు చేపట్టడంలో అలసత్వమే కొనసాగుతోంది. మిగతా ప్రాజెక్టులకు నిధులు కేటాయింపుల్లేవు. సంగమేశ్వర ప్రాజెక్టు అతీగతీ లేదు. పోలిరెడ్డి ఎత్తిపోతల పథకం పనులు ఆగిపోయాయి. అన్నీ నిధులతోనే ముడిపడ్డాయి. పరిశ్రమలు కొత్తగా ఏమీ లేవు. గ్రానైట్ రంగం సంక్షోభంలో పడింది. ఎగుమతులు క్షీణించాయి. పాలిషింగ్ యూనిట్లు కూడా మూతపడ్డాయి. కరెంటు ఛార్జీలు పెరుగుదల, రాయితీల కోతలతో ఈ రంగం కుదేలవుతోంది. దొనకొండ, కనిగిరి వద్ద ప్రతిపాదించిన పరిశ్రమలు ఎండమావిగానే ఉన్నాయి. రామాయపట్నం పోర్టు జిల్లా విభజన వల్ల నెల్లూరు జిల్లాకు వెళ్లింది. మిగతా రంగాల్లోనూ అభివృద్ధి లేదు. నిస్తేజంగానే ఉంది. ఇప్పటికీ ఉపాధి లేక వలసలు కొనసాగుతున్నాయి. ఆర్థికాభివృద్ధి రేటు ఎంత మేరకు పెరిగిందనేదీ స్పష్టత లేదు. ఆర్థిక సంక్షోభం కొనసాగుతోంది. మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దగా నిధుల్లేవు. ఉపాధి హామీ పనులకు సకాలంలో వేతనాలు ఇచ్చే పరిస్థితి లేదు. పారిశుధ్య కార్మికులు, అంగన్‌వాడీలు, ఆశావర్కర్లు, ఇతర శాఖల్లో స్కీమ్‌వర్కర్లకు వేతనాలు అందడం లేదు. వీళ్లంతా నిత్యం ఆందోళనలు చేస్తున్నారు. ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు కానందున వీళ్లూ వీధిపోరాటాలు చేస్తున్నారు. రాజకీయంగానూ మండలస్థాయి నేతలు చితికిపోయారు. చేసిన పనులకు బిల్లులు లేవు. పంచాయతీల్లోనూ ఏ పనులు చేపట్టే పరిస్థితి లేదు. సర్పంచులుగా గెలిచాక చేసిన పనులకు బిల్లులు ఆగిపోయాయి. కొత్తగా నిర్మించిన భవనాలకు చెల్లింపులు లేవు. ఇలా అన్ని రంగాల్లో ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా మారాయి. పరిస్థితులు ఇలా ఉన్నా పాలకపక్షం మాత్రం అభివృద్ధిపై గొప్పలు చెప్పుకోవడం ఆగడం లేదు. గణాంకాల్లోనే కనిపిస్తోంది. ఆచరణలో ఏమిటనేది గ్రామాల్లో చూస్తే తెలుస్తుంది. నేడు జరిగే స్వాతంత్య్ర దినోత్సవంలో మళ్లీ మంత్రి సందేశంలో ఇదే ఎజెండా ఉంటుంది. గణాంకాలతోనే సాగనుంది.

ఎరువుల దుకాణాల్లో తనిఖీ

ప్రజాశక్తి-చెరుకుపల్లి

మండల కేంద్రమైన చెరుకుపల్లిలోని పలు ఎరువుల దుకాణాలలో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులు పరిశీలిం చారు. గుప్తా ట్రేడర్స్‌లో అనుమతి పత్రాలు లేకుండా విక్రయిస్తున్న రూ. 3.3 లక్షల విలువైన ఎరువుల అమ్మకాలు నిలుపుదల చేశారు. అనంతరం సత్య నారాయణ ట్రేడర్స్ తనిఖీలు నిర్వహించిన రూ.2.87 లక్షల విలువైన ఎరువుల అమ్మకాలను నిలుపుదల చేశారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అధికారులు శ్రీహరి రావు, షేక్ సైదులు, పోలిరాజు, మండల వ్యవసాయ శాఖ అధికారి టి. బాలాజీ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగం పేరుతో మోసగించిన

నిందితులను కఠినంగా శిక్షించాలి : ఐద్వా

ప్రజాశక్తి-కనిగిరి

ఉద్యోగం పేరుతో మోసం చేసిన నిందితులను కఠినంగా శిక్షించి, బాధితులకు న్యాయం చేయాలని ఐద్వా, డివైఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. సుందరయ్య భవనంలో బాధితులతో సోమవారం నాయకులు మాట్లాడారు. కనిగిరికి చెందిన ఆర్నూరి బాలాజీ అనే నిరుద్యోగికి కనిగిరి ఎంపిపి దంతులూరి ప్రకాశం గుంటూరులోని శ్రీదుర్గా కన్సల్‌టెన్సీకి చెందిన గంగవరపు రాజేంద్ర ప్రసాద్, విజయ్‌కుమార్, వెంకట్రావును పరిచయం చేసినట్లు తెలిపారు. వారు హైకోర్టులో ఉద్యోగం ఇప్పిస్తామని 2021లో రూ.3లక్షలు తీసుకుని ఫేక్ ఆర్డర్ ఇచ్చి బాలాజీని మోసగించినట్లు తెలిపారు. ఉద్యోగం ఇప్పించకుండా, డబ్బు వెనక్కు ఇవ్వకుండా బాలాజీని ఇబ్బంది పెడుతుడటం దుర్మార్గ మన్నారు. నకిలీ కన్సల్‌టెన్సీని పరిచయం చేసిన ఎంపిపి దంతులూరి ప్రకాశం పట్టించుకోవడ లేదన్నారు. దీంతో బాధితుడు ఎస్‌పి మల్లికగర్గ్‌కు సోమవారం గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.. నిరుద్యోగి బాలాజీని ఉద్యోగం పేరుతో మోసం చేసిన వారిని కఠినంగా శిక్షించి, బాధితుడికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు ఎలీషమ్మ, వెంకటమ్మ, రమణయ్య ,కె.రత్తమ్మ...శాంతకుమారి, చెన్నమ్మ, డివైఎఫ్ఐ నాయకుడు నరేంద్ర పాల్గొన్నారు.



బాధితుడికి మద్దతు తెలుపుతున్న ఐద్వా ,డివైఎఫ్ఐ నాయకులు

మరో స్వాతంత్ర్య పోరాటం తప్పదు

ఎఐకెఎస్ జాతీయ అధ్యక్షుడు రావుల వెంకయ్య

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

దేశాన్ని కాపాడుకోవడానికి మరో స్వాతంత్ర్య పోరాటం తప్పదని అఖిలభారత కిసాన్ సభ జాతీయ అధ్యక్షులు రావుల వెంకయ్య తెలిపారు. సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా సమితి ఆధ్వర్యంలో ఒంగోలులో రైతు సంఘాలు, రైతు కూలీ సంఘాలు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ, బహిరంగ సభ, సాంస్కృతిక కార్యక్రమాలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీని రావుల వెంకయ్య, ఎస్‌కెఎం జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ చర్చి సెంటర్ నుంచి పాత మార్కెట్ సెంటర్, బాపూజీ మార్కెట్ మీదుగా అద్దంకి బస్టాండ్ వరకూ చేరుకుంది. అనంతరం అక్కడ సభ నిర్వహించారు. సభకు సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రావుల వెంకయ్య మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలోని రైతులు, రైతు కూలిలు కార్మికులు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ పాలన సాగిస్తున్నారన్నారు. స్వాతంత్రం వచ్చినప్పుడు నేటి వరకూ దేశ ప్రజల సంపాదనంతా కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు నిండుతున్న దారిద్రం పోలేదన్నారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకటరావు మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు వి. బాలకోటయ్య మాట్లాడుతూ రైతులతో పాటు కౌలు రైతులకు సమాన హక్కులు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంక టేశ్వర్లు, సిఐటియు జిల్లా నాయకులు జివి. కొండారెడ్డి, ఐఎఫ్‌టియు జిల్లా నాయ కులు మోహన్ ఈ సందర్భంగా ఉబ్బా కోటేశ్వరరావు బందం, కోడూరి నాంచార్ల బందం, అరుణోదయ జాలన్న బందం, ప్రజా కళా మండలి కళాకారుల బందం ప్రదర్శించిన ఆట మాట పాటలు ప్రేక్ష కులను ఆలోచింపజేశాయి. ఈ కార్యక్ర మంలో ఎపి రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి లలిత కుమారి. ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి. హనుమారెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు దేవరపల్లి సుబ్బారెడ్డి నాయ కులు కె. వీరారెడ్డి, ఎఐటియుసి జిల్లా నాయకుడుపివిఆర్.చౌదరి పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

IN THE HONOURABLE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT PATHAPATNAM.
I.A.172/2018 in O.S.12/2018

Between:
Simma Laxmi ...Petitioner/plaintiff
And:
Ponnana Appanna and 11 others ...Respondents/ Defendants
To,
Ponnana Eswari d/o Ramamurthy, Aged 35 years, now residing in Cheruvu village, Singarayakonda Mandalam in Prakasam district (R.6)

Please take notice that the above petition is posted to **24.8.2023** for your appearance. You are hereby directed to appear before the above Honourable court on the above date without fail. Otherwise, you will be set exparte. Hence this notice.

K.NANAJEE
K.PRATAPCHANDRA
S.RAVI KUMAR
ADVOCATES, SRIKAKULAM.

సర్పంచి బరిలో ఐదుగురు అభ్యర్థులు

ప్రజాశక్తి- శింగరాయకొండ

శింగరాయకొండ మండలం పాకల సర్పంచి ఉప ఎన్నికకు నామినేషన్ల ఉపసంహరణతో సోమవారంతో ముగిసింది. వైసిపి సర్పంచి అభ్యర్థి కొక్కిలిగడ్డ స్వాములమ్మ తన నామినేషను ఉపసంహరించుకుంది. వైసిపి రెబల్ అభ్యర్థి గొల్లపోతు గోవర్ధన్ కూడా తన నామినేషన్ ఉపసంహరించుకున్నాడు. దీంతో వైసిపికి అభ్యర్థి లేక పోవడంతో రెబల్ అభ్యర్థిగా పోటీలో ఉన్న కుర్రు ప్రసన్నకుమార్‌కు వైసిపి కండువేసి తమ అభ్యర్థిగా ప్రకటించారు. టిడిపి తరపున మాజీ సర్పంచి సైకం చంద్రశేఖర్ బరిలో ఉన్నారు. జనసేన నుంచి సంకె నాగరాజు, బిఎస్‌పి నుంచి ఆవుల శ్రీను, ఇండిపెండెంట్ అభ్యర్థిగా చెంచుంగారి ముత్యాలు బరిలో ఉన్నారు. మొత్తం 13 మంది నామినేషన్లు దాఖలు చేశారు. ఉపసంహరణ అనంతరం ఐదుగురు ఎన్నికల బరిలో మిగిలారు. అదేవిధంగా శింగరాయకొండ పంచాయతీ 16వ వార్డుకు ఉప ఎన్నిక నిర్వహిస్తున్నారు. మొత్తం ఐదుగురు నామినేషన్లు దాఖలు చేశారు. చివరకూ షేక్ షకీల , ఎస్‌కె. షాబిరా జనసేన, వైసిపి అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఇక్కడ టిడిపి పోటీకి దూరంగా ఉంది. మూలగుంటపాడు పంచాయతీ 10వ వార్డులో టిడిపి నుంచి అంబటి శ్రీనివాసరావు, జనసేన నుంచి పోలిశెట్టి మాధురి, వైసిపి రెబల్ అభ్యర్థి సయ్యద్ అల్తాఫ్ ఎన్నికల బరిలో నిలిచారు. ఇక్కడ వైసిపి పోటీకి దూరంగా ఉంది.

శ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA 116/2020 IA 19/2014
OS 35/2012

ముత్తుకూరు జానకిదేవి ... పిటిషనర్/వాది
Vs
యిల్లూరి చిన్న వెంకటేశ్వర్లు వగైరా .... రెస్పాండెంట్లు/ప్రతివాద్లు

To
R2. సానికొండ శీతయ్య,
S/o వెంకటస్వామి, రాజంపల్లిగ్రామం, దరిశి మండలం, ప్రకాశం జిల్లా

పై నెంబరు పిటీషనులో పిటీషనర్లు పిటీషనులోని పరిహారం కోరి మీపై దావ దాఖలు చేసి ఉన్నాడు. కనుక మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్నచో తే 21-08-2023 ది ఉదయం గం. 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకొనవలెను. లేకున్న మీకు పరోక్షముగా తీర్మానం కాబడును.

వాయిదా తేది: 21-08-2023.
స్థలం: దరిశి, తేది: 14-08-2023

వడ్డమాని శ్రీనివాసశాస్త్రి, అడ్వకేట్
దరిశి, సెల్: 94401 09385

IN THE HONOURABLE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT PATHAPATNAM.
OS12/2018

Between :
Simma Laxmi ...Plaintiff
And :
Ponnana Appanna and 11 others ...Defendants
To,
Ponnana Eswari d/o Ramamurthy Aged 35 years, now residing in Cheruvu village, Singarayakonda Mandalam in Prakasam district (D.6)

Please take notice that the above suit is posted to **24.8.2023** for your appearance. You are hereby directed to appear before the above Honourable court on the above date without fail. Otherwise, you will be set exparte. Hence this notice.

K.NANAJEE
K.PRATAPCHANDRA
S.RAVIKUMAR
ADVOCATES, SRIKAKULAM.

రెండు రైళ్లలో దొంగల హల్‌చల్

హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌లో దోపిడీ ● చార్మినార్ ఎక్స్‌ప్రెస్‌పై రాళ్లదాడి ● బంగారం, సెల్ ఫోన్లు, డబ్బు అపహరణ ● దొంగల స్వైరవిహారంపై ప్రయాణికుల ఆందోళన

ప్రజాశక్తి-శింగరాయకొండ

రెండు రైళ్లలో దొంగలు హల్‌చల్ చేశారు. అర్ధరాత్రి ఒక రైలులో దోపిడీ, మరో రైలుపై దోపిడీయత్నం జరగడంతో ప్రయాణికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. రైలును ఆపి దొంగలు దోచుకుపోయారని తెలుసుకున్న ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. ఈ సంఘటన నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో జరిగింది. అందిన వివరాల ప్రకారం.. సోమవారం తెల్లవారుజామున శింగరాయకొండ రైల్వేస్టేషన్‌లో హైదరాబాదు నుంచి చెన్నై వెళ్తున్న రైలులో ఇద్దరు యువకులు ఎక్కారు. ఉలవపాడు మండలం వీరేపల్లి తిప్పల వద్ద ఎనిమిది మందిని ఉంచారు. ఇక్కడ రైల్వే స్టేషన్లో రైలు ఎక్కిన ఇద్దరూ వీరేపల్లికి అర కిలోమీటరు దూరంలో హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ చైన్ లాగి నిలిపివేశారు. వీరిద్దరూ నిలిపివేయడంతో అక్కడ ఉన్న ఎనిమిది మంది చక చక ఎస్2 ఎస్3 ఎస్4 ఎస్5 ఎస్6 ఎస్7 బోగీల్లోకి దూరి కత్తులు చూపించి ప్రయాణికుల వద్ద ఉన్న బంగారం, చైన్లు, సెల్ ఫోన్లు, డబ్బు లాక్కొని పరారయ్యారు. వీరేపల్లి తిప్పల వద్ద అంతా అడవి ప్రాంతం కావడంతో దొంగలకు తమ పని సులభం అయ్యింది. ఇటు వెనక నుంచి గార్డు, ముందు నుంచి పైలట్ వచ్చేలోపే మొత్తం దోచుకొనిపోయారు.



ఇదంతా అర్ధరాత్రి సమయంలోనే జరిగింది. మూడో ట్రాకు నిర్మాణంతోపాటు బ్రిడ్జిల నిర్మాణం జరగడంతో కొన్ని రైళ్లు రద్దు కాగా మరికొన్ని రైళ్లు చిన్నగా పోతున్నాయి. ఇదే అదునుగా భావించిన దొంగలు పక్కా ప్లాన్‌తో సింగరాయకొండలో ఎక్కి వీరేపల్లి వద్ద అటవీ ప్రాంతంలో దొంగతనానికి పాల్పడ్డారు. ఇది జరిగిన గంట వ్యవధిలోనే చార్మినార్ ఎక్స్‌ప్రెస్ కూడా అదే రూట్‌లో వచ్చింది. అయితే దొంగలు ఈ ఎక్స్‌ప్రెస్‌ను నిలుపుదల చేసేందుకు వీరేపల్లి వద్ద ఉన్న సిగ్నల్‌కు గుడ్డ కట్టి సిగ్నల్‌ను నిలుపుదల చేశారు. సిగ్నల్ వ్యవస్థ బాగాలేదని చార్మినార్ ఎక్స్‌ప్రెస్ డ్రైవర్లు రైలు నిలిపివేసేందుకు ప్రయత్నం చేశారు. అప్పటికే హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ డ్రైవరు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఆ రైల్లో ఉన్న పోలీసులు అప్రమత్తమయ్యారు. చార్మినార్ రైలు ఆపేసేందుకు డ్రైవర్ ప్రయత్నం చేయడంతో దానిని ఆపకుండా పంపించేందుకు పోలీసులు ప్రయత్నం చేశారు. అర్ధరాత్రి రెండు గంటల 30 నిమిషాల సమయంలో దొంగలు చార్మినార్ ఎక్స్‌ప్రెస్ మీద రాళ్లదాడికి దిగారు. రైలు నుంచి దిగిన వారిపై రాళ్లదాడి చేశారు. రెండు కంపార్ట్‌మెంట్లలో రాళ్లతో దాడులు చేయడంతో దానిలో ఉన్న ప్రయాణికులు అర్ధరాత్రి చిమ్మ చీకట్లో భయాందోళనకు గురయ్యారు. పోలీసులు అప్రమత్తం చేయటంతో రైలు డ్రైవర్ బండిని లాగించారు. ఓ పక్క సిగ్నల్‌కు గుడ్డ కట్టి ఉన్నప్పటికీ రైలు ముందుకు తీసుకుపోవటంతో చార్మినార్ ఎక్స్‌ప్రెస్‌ను దొంగతనం బారి నుంచి కాపాడినట్లయింది. అయినప్పటికీ దొంగలు రాళ్ల దాడి చేశారు. గంట వ్యవధిలోనే రెండు రైళ్లలో రెండు ఘటనలు జరగటంతో ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు. ఇటు ఒంగోలు రైల్వేస్టేషన్లో ఉన్న పోలీస్ స్టేషన్లో సమాచారం తెలియడంతో రైల్వే పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించారు. బాధితులు కావలి రైల్వే పోలీస్ స్టేషన్లో ఐదు ఫిర్యాదులు చేశారు. దీనిపై రైల్వే పోలీసులు తీవ్రస్థాయిలో విచారణ మొదలుపెట్టారు.

‘కరణం’పై అసత్య ప్రచారం మానుకోవాలి

ప్రజాశక్తి-చీరాల

ప్రశాంతంగా ఉన్న చీరాల నియోజకవర్గాన్ని కొన్ని చీకటి శక్తులు కులాలు మతాల మధ్య చిచ్చుపెట్టే విధంగా ఉద్దేశపూర్వక వ్యాఖ్యలు చేస్తూ అరాచకం చేస్తున్నాయని రామన్నపేట వాసులు అన్నారు. ఎమ్మెల్యే కరణం బలరాం, వైసిపి ఇన్‌ఛార్జి వెంకటేష్ లపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని వారు పేర్కొన్నారు. ఆదివారం దానికి ఆర్అండ్‌బి అతిథి గృహంలో వేటపాలెం మండలం రామన్నపేటలో వార్డు మెంబర్ల ఉప ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎన్నికైన వార్డు మెంబర్లు, రామన్నపేట వాసులు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. ఉప ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎన్నికైన 10వ వార్డు మెంబర్ గౌరవబత్తిన నాగరాజకుమారి, మహాలక్ష్మయ్య, పొట్లూరి మహాలక్ష్మయ్యలు రామన్నపేట సర్పంచ్ కందేటి రమణ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. వేటపాలెం మండలం రామన్నపేట పంచాయతీ ఆరో వార్డు, పదో వార్డు ఉప ఎన్నికలకు నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారని, చేనేతలపై దాడి చేశారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని రామన్నపేట సర్పంచి కందేటి రమణ పేర్కొన్నారు. రెండు వార్డులకు అభ్యర్థులు నామినేషన్లు వేశారని అన్నారు. టిడిపి, జనసేన తరఫున మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ వర్గీయులు నామినేషన్ పత్రాలలోని అన్ని గడులను పూర్తి చేయకుండా అసంపూర్తిగా ఇచ్చారని ఆర్డీవో విచారణలో బహిరంగంగా నామినేషన్ పత్రాలు చూపిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు.

విద్యుత్ షాకుతో వ్యక్తికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-కొమరోలు

మండల పరిధిలోని పోసుపల్లె గ్రామంలో విద్యుత్ లైన్‌కు మరమ్మతులు చేసేందుకు ఎడమకల్లు గ్రామానికి చెందిన ప్రయివేటు లైన్‌మ్యాన్ శేఖర్ విద్యుత్ స్తంభం ఎక్కాడు. ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌కు గురై స్తంభంపై నుంచి ఆయన కింద పడిపోయాడు. దీంతో శేఖర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. గిద్దలూరులోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కుటుంబ సభ్యులు నంద్యాల వైద్యశాలకు తరలించారు. సిఫ్ట్ ఆపరేటర్ ఓ ఫీడర్‌కు బదులు మరో ఫీడర్‌కు విద్యుత్ సరఫరా చేయటంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది.

జాతీయ జెండాలు పంపిణీ

ప్రజాశక్తి-పర్చూరు

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని నూతలపాడు యుపి స్కూల్ విద్యార్థులు 70మందికి క్లబ్ అధ్యక్షుడు నాగబైరు శ్రీనివాసరావు జాతీయ జెండాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి విద్యార్థి స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొని జెండా ఎగురవేయాలని, జెండా పండుగ గురించి అవగాహన కలిగి ఉండాలని, జాతీయ భావం, స్ఫూర్తి నింపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జయమ్మ, రోటరీ కార్యదర్శి పంబి సదానందరెడ్డి, పోలిశెట్టి చంద్రశేఖరరావు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట రైతుల ధర్నా

కరెంటు కోతలను నివారించాలని డిమాండ్

ప్రజాశక్తి-పంగులూరు

కరెంటు కోతలపై విద్యుత్ శాఖ అధికారులపై రైతులు మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ సక్రమంగా సరఫరా లేకపోవడం వలన తాము పంటలు వేయలేకపోతున్నామని రైతులు అధికారులను నిలదీశారు. వేసిన పంటలు కూడా ఎండిపోతున్నాయని, రైతులు నష్టపోతున్నారని అధికారులపై మండిపడ్డారు. కరెంటు లేకపోవడం వలన కరెంటు తీగలను కూడా దొంగలు తీసుకెళుతున్నారని తెలిపారు. కరెంటు కోతలపై సోమవారం పంగులూరులోని విద్యుత్ సబ్ స్టేషన్ ముందు రైతు సంఘం, కౌలు రైతు సంఘం, మహిళా సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ ధర్నాకు మండలంలోని చుట్టుపక్కల గ్రామాల నుంచి రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి కృష్ణయ్య మాట్లాడుతూ, గత వారం రోజులుగా ఈ ప్రాంతంలో విద్యుత్ సరఫరాలో చాలా సమస్యలు వచ్చాయని, ఈ సమస్యలు చూస్తుంటే కేంద్రంలో, రాష్ట్రంలో మొత్తం విద్యుత్ వ్యవస్థను ప్రైవేటీకరించాలని కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగానే దీన్ని చూడాలని, చాలా గ్రామాలకు లైన్‌మన్లు లేరు, సబ్ స్టాఫ్ లేరు, లైన్లకు ఇబ్బంది వస్తే పలకరించే వాళ్లే లేరని కృష్ణయ్య అన్నారు. 26 లక్షల మంది ఉద్యోగులు, 70 లక్షల కోట్ల రూపాయలు విలువైన విద్యుత్ వ్యవస్థను కేంద్ర ప్రభుత్వం ప్రవేటీకరించాలని నిర్ణయించిందని, దానికి రాష్ట్రంలోని వైసిపి, తెలుగుదేశం పార్టీలు మద్దతు ఇస్తున్నాయని కృష్ణయ్య అన్నారు. ఆ బిల్లుకు మద్దతు ఇవ్వటం అంటే విద్యుత్ వ్యవస్థను సర్వనాశనం



విద్యుత్ అధికారులకు వినతిపత్రం అందిస్తున్న రైతు సంఘం నాయకులు, రైతులు

చేయడమేనని అన్నారు. అట్లాంటి బిల్లు నుంచి ఆ రెండు పార్టీలు వెనక్కు రావాలని అన్నారు. ఆ రెండు పార్టీలు వెనక్కు వస్తే విద్యుత్ వ్యవస్థను కాపాడుకోగలుగుతామని చెప్పారు. విద్యుత్ వ్యవస్థను కాపాడుకోగలిగితే ప్రజలకు సకాలంలో విద్యుత్తు అందుతుందని, కావలసినంత మంది సిబ్బందిని ఏర్పాటు చేసుకోగలుగుతామని, స్మార్ట్ మీటర్లు లేకుండా చేయగలుగుతామని, వ్యవసాయానికి 9 గంటలు విద్యుత్ సరఫరా అందుతుందని అన్నారు. ప్రజా వ్యతిరేకమైన కేంద్ర ప్రభుత్వ విద్యుత్ బిల్లు నుంచి వైసీపీ, టిడిపిలు బయటకు రావాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు మాట్లాడుతూ, ఈ మండలంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను దొంగలు తీసుకెళుతున్నారని, దీనివలన రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కొండమంజులూరు, కోటపాడు గ్రామాలలో విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడం వలన రైతులు పంటలు సాగు చేసుకోవటం మానుకున్నారని, వేసిన పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. అధికారులకు ఫోన్లు చేస్తే ఫోన్లు స్విచ్ ఆఫ్ అయి ఉన్నాయని రామారావు అన్నారు. కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాయిని వినోద్‌బాబు మాట్లాడుతూ, మండలంలో విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని, రైతులంతా ఆగ్రహంగా ఉన్నారని చెప్పారు. అధికారులు తక్షణమే చర్యలు తీసుకోకపోతే ప్రజాగ్రహాన్ని చూడాల్సి వస్తుందని అన్నారు. మహిళా సంఘం జిల్లా నాయకురాలు రాయిని కష్ణకుమారి మాట్లాడుతూ, ఇళ్లలో కరెంటు సరఫరా కూడా నిరంతరం పోతుందని, దీనివలన మహిళలు ఎంతో ఇబ్బంది పడాల్సి వస్తోందని తెలిపారు. అనంతరం విద్యుత్తు డిఇ సత్యనారాయణకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ, నెల రోజుల్లో ఈ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గాలులు, వర్షాల కారణంగా విద్యుత్తు లైనులకు ఇబ్బంది ఏర్పడుతుందని, కొండమంజులూరు, కోటపాడు గ్రామాలకు ప్రత్యేకంగా విద్యుత్తు లైన్‌లు వేస్తున్నామని ఆయన చెప్పారు. దొంగలు తీసుకెళ్లిన ట్రాన్స్‌ఫార్మర్లకు త్వరలోనే కొత్తవి బిగిస్తామని సత్యనారాయణ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గుడిపాటి మల్లారెడ్డి, కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి వేమూరి సునందబాబు, రైతులు ఆదుం సాహెబ్, తలపనేని సుబ్బారావు, బత్తుల ఆంజనేయులు, ఇంటూరి శ్రీనివాసరావు, గొట్టిపాటి శ్రీధర్, కరణం రామయ్య, రంగారావు, పెద్ద ఆంజనేయులు, తలపనేని సుకన్య, మస్తాన్‌బి తదితరులు పాల్గొన్నారు.

అర్ధరాత్రి యువకుల మధ్య ఘర్షణ

ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

పాతకక్షల నేపథ్యంలో కొంతమంది యువకులు మరో యువకుడిపై కర్రలతో దాడి చేసిన ఘటన ఆదివారం అర్ధరాత్రి జరిగింది. ఈ ఘటనలో అడ్డుబోయిన మరో యువకుడు కూడా తీవ్రంగా గాయపడిన ఘటన మండల కేంద్రం మార్టూరులో చోటుచేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. మార్టూరు గన్నవరం రోడ్డులో నివాసం ఉండే ముస్లిం సామాజిక వర్గానికి చెందిన కొంతమంది యువకులు బల్లికురవ మండలం వేమవరం గ్రామంలో జరిగిన తిరునాళ్ళకు వెళ్లి అక్కడ ఘర్షణ పడ్డారు. అనంతరం మార్టూరు చేరుకున్న యువకులు స్థానిక స్టేట్ బ్యాంకు సెంటర్‌లో అర్ధరాత్రి వేళ ఘర్షణ పడ్డ యువకుడిని అడ్డగించి విచక్షణారహితంగా కర్రలతో దాడి చేశారు. ఈ క్రమంలో అడ్డుకోబోయిన మరో యువకుడిపై కూడా వారు దాడి చేయడంతో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. అర్ధరాత్రి వేళ విచక్షణ మరిచిన యువకులు దాడులకు తెగబడటం స్థానికంగా కలకలం సృష్టించింది. సమాచారం అందుకున్న పోలీసులు దాడి చేసిన యువకులలో కొంతమందిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. వీరంతా గ్రానైట్ అక్రమ రవాణాలో కీలకపాత్ర పోషిస్తున్న వ్యక్తులు కావడం గమనార్హం. వీరిని పోలీసులు విచారిస్తున్న సమయంలో మేమంతా ఆ రాజకీయ నాయకుడి అనుచరులమని చెప్పటం విశేషం. గ్రానైట్ అక్రమ రవాణా విషయంలో కొన్ని గ్రూప్‌ల మధ్య ఇటీవల జరుగుతున్న ఘర్షణలపై పోలీసులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.



రేషన్ షాపుపై 6ఏ కేసు నమోదు

ప్రజాశక్తి-యద్దనపూడి: మండలంలోని పూనూరు, చింతపల్లిపాడు గ్రామాల్లో సోమవారం రేషన్ షాపులలో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూనూరు రేషన్ షాప్ నెంబర్ 18లో 16 క్వింటాల రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ ఉండటంతో 6ఏ కేసు నమోదు చేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ గీతారాణి తెలిపారు. స్వాధీనం చేసుకున్న బియ్యంను వీఆర్వోకు అప్పగించారు. ఈ తనిఖీలలో ఎన్‌ఫోర్స్‌మెంట్ సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ, వీఆర్వోలు వసంతరావు, సత్యనారాయణ. పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి

ప్రజాశక్తి-కొత్తపట్నం: రోడ్డు ప్రమాదంలో ఆటో ఢీకొట్టి వృద్ధుడు చనిపోయిన సంఘటన మంగళవారం ఉదయం జరిగింది. కొత్తపట్నం రెడ్డిపాలేనికి చెందిన కోడూరు వెంకటేశ్వర్లు అలియాస్ పాతపాడు వెంకటేశ్వర్లు ఉదయాన్నే ఇంటి నుంచి పొలానికి నీరు పెట్టడానికి వెళుతున్న సమయంలో ఈతముక్కల రోడ్డులోని దింపుడు కల్లంకు ఇవతల వేగంగా వస్తున్న ఆటో ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. పేర్నమిట్టకు చెందిన బోధాల ఉదయ్ కుమార్ పేపర్ పార్సిల్ దించుకుంటూ ఈతముక్కల వైపు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. వెంటనే బాధితున్ని ఒంగోలు రిమ్స్ వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ పాతపాడు వెంకటేశ్వర్లు మృతి చెందాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కొత్తపట్నం ఎస్ఐ సాంబశివరావు తెలిపారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-రేపల్లె: విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి చెందిన ఘటన పట్టణంలోని 23వ వార్డులో జరిగింది. పట్టణంలోని 1వ వార్డు నివాసి అయిన కొలుసు జగదీష్(17) తాపీ పని చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు చేతిలో ఉన్న ఇనుపరాడ్డు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌కు తగలడంతో ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. మృతుని తల్లిదండ్రులకు ఇద్దరు సంతానం కాగా ఇతడు రెండో కుమారుడు. ‘ఇంటర్మీడియట్ చదువుతూ అప్పుడప్పుడు తాపీ పనులకు వెళుతూ ప్రమాదవశాత్తు మరణించడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యారు. మృతుని తల్లి రమాదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ నజీర్ బేగ్ ఆదేశాల మేరకు ఎస్ఐ అబ్దుల్ రజాక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రతి ఒక్కరూ దేశం కోసం పాటుపడాలి



మొక్కలు నాటుతున్న ఎంపిపి, సర్పంచ్, జెసిఎస్ ఇన్‌ఛార్జి

ప్రజాశక్తి-దరిశి

ప్రతి ఒక్కరూ దేశం కోసం పాటుపడి సేవలు అందించాలని దరిశి ఎంపిపి గోళ్లపాటి సుధారాణి, తూర్పువెంకటాపురం పిఎసిఎస్ ఛైర్మన్ మరియు జెసిఎస్ వైసిపి మండల ఇన్‌చార్జి బత్తినేని వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండలంలోని రాజంపల్లి జిల్లాపరిషత్ హైస్కూల్‌లో మా భూమి - నా దేశం మరియు వీరులకు వందనం అనే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాతృభూమి కోసం ప్రతి ఒక్కరు ఏదో ఒక సేవా కార్యక్రమాలు చేయాలని కొంత సహాయం గ్రామానికి చేయాలని కోరారు. పాఠశాలలో మొక్కలు నాటారు. కార్యక్రమాలలో సర్పంచ్ వనం అన్నపూర్ణ, పద్మ, చంద్రమౌళి, పంచాయితీ కార్యదర్శి దేవదానం పాల్గొన్నారు.



పట్టా అందజేస్తున్న కోన

ఇళ్ల పట్టాలు పంపిణీ

ప్రజాశక్తి-బాపట్ల

నియోజకవర్గంలో అర్హులైన పేదలకు నివేశన స్థలాల పంపిణీకి ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నట్లు బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి అన్నారు. సోమవారం బాపట్ల తహసిల్దార్ కార్యాలయంలో కొల్లా వెంకయ్య కాలనీలో నిరుపేదలు 16 మందికి తొలి విడత నివేశన స్థలాల పట్టాలను అందజేశారు. కార్యక్రమంలో ఆర్డిఓ రవీంద్ర, తాసిల్దార్ సుధారాణి పాల్గొన్నారు.

టీడీపీ ఓట్లు తొలగించేందుకు కుట్ర

ఎన్నికల సంఘానికి ఆధారాలతో సహా ఫిర్యాదు చేసిన పార్టీ బాపట్ల పార్లమెంటరీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

పర్చూరు నియోజకవర్గంలో అక్రమంగా జరుగుతున్న ఓట్ల తొలగింపుపై తక్షణ చర్యలు కోరుతూ పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. ఈ లేఖలో నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఓట్లను తొలగించడానికి అధికార పార్టీ నాయకులు అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ అధికారులపై ఒత్తిడి చేస్తూ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా సర్వేలో బూత్ లెవల్ ఆఫీసర్లపై పోలీసు అధికారుల రోజు వారీ సమీక్ష చేస్తున్నారని పేర్కొన్నారు. ఫారం నెం. 7 ద్వారా తెలుగుదేశం పార్టీ ఓటర్లను తొలగించడానికి అధికార పార్టీ తరపున పోలీసులు నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్నారని వివరించారు. గంపగుత్తగా పెద్ద మొత్తంలో తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఓట్లను తీసివేయడానికి బిఎల్‌ఓ, ఎన్నికల సిబ్బందిపై అధికార పార్టీ నేతలు తీవ్ర ఒత్తిళ్లకు పాల్పడుతున్నారని అన్నారు. కరువు పీడిత జిల్లా కావడంతో, చాలా మంది ప్రజలు హైదరాబాద్‌లో జీవిస్తున్నారని, యువకులు విద్య లేదా తాత్కాలిక ఉపాధి కోసం వెళ్లి స్థానిక గ్రామాలకు నిత్యం రాకపోకలు సాగిస్తున్నారని, వలస వెళ్లారనే పేరుతో ఓట్లను తొలగించాలని కుట్రలకు పాల్పడుతున్నారన్నారు. వారికి తల్లిదండ్రులు, కుటుంబాలు వున్నాయని ఇసిఐ సూచించిన నిబంధనలకు అనుగుణంగానే ఉన్నారని లేఖలో పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ మద్దతుదారులుగా భావిస్తున్న వారి ఓట్ల తొలగింపు పెద్దఎత్తున కుట్ర జరుగుతోందని దీనిపై కేంద్ర ఎన్నికల సంఘం తక్షణమే దష్టి సారించాలన్నారు. తెలుగుదేశం పార్టీ ఓటర్లను తొలగించి రాజకీయ లబ్ది పొందాలని, ఎన్నికల నియమ నిబంధనలకు విరుద్ధంగా అధికార పార్టీ నాయకులు వ్యవహరిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో దాదాపు 50 శాతం పోలింగ్ బూత్‌లకు మహిళా పోలీసులను బూత్ లెవల్ ఆఫీసర్‌లుగా నియమించారని తెలిపారు. వారి పనిపై ఒత్తిడి తెచ్చేందుకు, అధికార పార్టీకి అనుకూలంగా పనిచేసేలా నిబంధనలకు విరుద్ధంగా సాధారణ పోలీసు అధికారులను వారిపై మానిటరింగ్ చేసే బాధ్యతలు అప్పగించారని పేర్కొన్నారు. ఈ మహిళా పోలీసులపై నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జి పోలీసు ఉన్నతాధికారుల ఒత్తిడి మేరకు సమీక్షిస్తున్నారని తెలిపారు. గ్రామ సచివాలయం ఉద్యోగులైన ఇతర బూత్ లెవల్ ఆఫీసర్ల సంక్షేమ సహాయకులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు ఓటరు నమోదు తొలగింపులో అవకతవకలకు పాల్పడేలా వారి రెగ్యులర్ డిపార్ట్‌మెంట్ హెడ్‌లు ఒత్తిడిచేస్తూ పర్యవేక్షిస్తున్నారని అన్నారు. ఫారం 7ను దాఖలు చేసి నియోజకవర్గం మొత్తం ఓటర్లను తొలగించడం అనేది ఎన్నికల ప్రక్రియను తారుమారు చేయడమే అన్నారు. ఓటర్ సవరణలో ఎలాంటి ఒత్తిడి లేకుండా నిబంధనలు పాటించేలా అధికారులను ఆదేశించాలన్నారు. అత్యంత గోప్యంగా సాగుతున్న ఈ ఓటర్ల తొలగింపు వ్యవహారాన్ని ప్రత్యేక కేసుగా పరిగణించి సమగ్ర విచారణ జరపాలన్నారు. ఎన్నికల నేరాలకు పాల్పడేలా బూత్ స్థాయి అధికారులపై, ఒత్తిడి తెస్తున్న పోలీసు, ఇతర అధికారులను కఠినంగా శిక్షించాలన్నారు. ఎన్నికల ప్రక్రియలో అవకతవకలు జరగకుండా రాష్ట్రం మొత్తం ఆదర్శంగా ఉండేలా ఎన్నికల కమిషన్ చర్యలను ప్రారంభించాలన్నారు. అధికారులు స్వేచ్ఛగా పనిచేసేలా వారిపై ఒత్తిడి లేకుండా చర్యలు చూడాలన్నారు.



వీఆర్‌ఓలకు అవార్డులు

ప్రజాశక్తి-చీరాల


శేఖర్,


సాల్మన్

జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో చీరాల మండలం రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. వాడరేవు1 రెవెన్యూ అధికారి సిహెచ్ శేఖర్, తోటవారిపాలెం1 రెవెన్యూ అధికారి డి సాల్మన్ అవార్డులకు ఎంపికయ్యారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విజయవాడ జిఎస్‌డబ్ల్యుఎస్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఉత్తమ సేవ సర్టిఫికెట్స్ ఇవ్వనున్నారు. ఉత్తమ సేవలతో అవార్డులకు ఎంపికైన వీఆర్వోలను అధికారులు ప్రజాప్రతినిధులు అభినందించారు. వాడరేవు, తోటవారిపాలెం, కపూరివారిపాలెం, గవినివారిపాలెం సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

ప్రమాద బాధితులకు మాజీమంత్రి పరామర్శ

ప్రజాశక్తి-భట్టిప్రోలు (చుండూరు)

చుండూరు మండలం మున్నంగివారిపాలెం గ్రామానికి చెందిన టిడిపి కుటుంబం ఛందోలు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయలపాలయ్యారు. గ్రామానికి చెందిన కోసన సుధ, కోసన శివ, కోసన మాధవి, కోసన లక్ష్మి దేవదర్శనానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ఘటన జరిగింది. వీరు తెనాలి ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతుండగా మాజీ మంత్రి నక్కా ఆనందబాబు వారిని పరామర్శించి పరిస్థితిని వాకబు చేశారు. వైద్యశాల సూపరింటెండెంట్‌తో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. ఈయన వెంట గ్రామ టిడిపి నాయకులు తమ్మా శివారెడ్డి, వియస్‌కె ప్రసాద్, ఎల్లారెడ్డి, కర్రి వెంకట రెడ్డి, మండురు శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

'హలో లోకేష్'కు అధిక సంఖ్యలో తరలిరావాలి

ప్రజాశక్తి-భట్టిప్రోలు (వేమూరు)

నారా లోకేష్ యువగళం పాదయాత్రలో భాగంగా ఈ నెల 16న మంగళగిరిలో జరిగే హలో లోకేష్ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మాజీమంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు కోరారు. హలో లోకేష్ కార్యక్రమంపై జన సమీకరణకు సోమవారం వేమూరు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువగళం పాదయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి చేపట్టిన రాజారెడ్డి పాలనతో ప్రజలు విసిగెత్తారని, అధికారం మార్పు కోసం ఉవ్విళ్లూరుతున్నారని చెప్పారు. గుంటూరు జిల్లాలో జరిగే యువగళం పాదయాత్రను పురస్కరించుకుని మంగళగిరిలో జరిగే హలో లోకేష్ కార్యక్రమాన్ని జయప్రదం జరిగే విధంగా కార్యకర్తలు పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వేమూరు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు, కొల్లూరు మండల టిడిపి నాయకులు కనగాల మధుసూదన్ ప్రసాద్, మాచర్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాధికారులకు జాతీయ జెండాలు అందజేత

ప్రజాశక్తి-భట్టిప్రోలు

స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం జరిగే జెండా వందన కార్యక్రమానికి ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులకు సోమవారం జాతీయ జెండాలను అందజేశారు. ఎంపిపి ధావులూరి వెంకటలలితకుమారి, జెడ్పిటిసి ఉదయ్ భాస్కరి వీటిని మండలంలోని 15 గ్రామ పంచాయతీలకు అందజేశారని ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖర్ తెలిపారు. స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తామని, ఎంపిటిసి సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు ఆయా మండల శాఖల అధికారులు పాల్గొనాలని కోరారు.

నేడు కార్మికులకు సెలవు

ప్రజాశక్తి-అద్దంకి

సంయుక్త కార్మిక శాఖ కమిషనర్ గుంటూరు వారి ఆదేశాలు ప్రకారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం జాతీయ సెలవు దినంగా ప్రకటించినట్లు అద్దంకి కార్మిక శాఖ అధికారి టి మధుబాబు తెలిపారు. అద్దంకి కార్మిక శాఖ పరిధిలోని దుకాణాలు, సంస్థలు, ఫ్యాక్టరీల్లో పనిచేసే కార్మికులందరికీ వేతనంతో కూడిన సెలవును ఇవ్వాలని కోరారు. ఆ నిబంధనలను అతిక్రమించినవారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అద్దంకి కార్మిక శాఖ అధికారి టి మధుబాబు తెలిపారు.



జిల్లా టూరిజం కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా.

33 బీచ్‌లను అభివృద్ధి చేయడానికి నివేదిక: కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో తీర ప్రాంతాల్లో ఉన్న 33 బీచ్‌లను అభివృద్ధి చేయడానికి, ప్రభుత్వానికి ప్రణాళికలు పంపాలని కమిటీ తీర్మానం చేసిందని కలెక్టర్ పి రంజిత్ బాషా తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ హాల్‌లో జిల్లా టూరిజం కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సముద్రతీర ప్రాంత 6 మండలాల్లో 33 చోట్ల టూరిజం ప్రాంతాలుగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం గుర్తించినట్లు తెలిపారు. జిల్లాలో టూరిజం శాఖ గుర్తించిన 33 బీచ్‌లను బ్లూ ఫ్లాగ్ బీచ్‌గా సర్టిఫికెట్‌ను ప్రభుత్వం ఇవ్వడానికి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. బీచ్‌ల వద్ద పర్యాటకులకు ఇబ్బంది లేకుండా తాగునీరు, మరుగుదొడ్లు, బెంచ్‌లు, ఫుడ్ కోర్ట్‌లు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాలో ప్రాథమికంగా 5 బీచ్‌లను బ్లూ ఫ్లాగ్ బీచ్ సర్టిఫికెట్ కోసం అవసరమైన సౌకర్యాలు కల్పించడానికి చర్యలు తీసుకోవాలని టూరిజం అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, బుడా చైర్మన్ దేవినేని మల్లికార్జున రావు, టూరిజం శాఖ రీజినల్ డైరెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా టూరిజం అధికారి సురేష్, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ విజయమ్మ, జిల్లా అటవీశాఖ అధికారి భీమానాయక్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ కార్యాలయం ఆవరణలో 'నా మట్టి-నా దేశం'

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా



'నా మట్టి, నా దేశం' కార్యక్రమంలో పోలీసులు

ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా ఈ నెల 9వ తేదీ నుంచి 'నా మట్టి నా దేశం, నేల తల్లికి నమస్కారం, వీరులకు వందనం' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఆర్ డిఎస్‌పి ఎండిహెచ్ ప్రేమ్ కుమార్, పోలీస్ అధికారులు మరియు సిబ్బంది జాతీయ జెండాను ఎగురవేసి, అమరవీరులకు వందనం చేపట్టి, వారి త్యాగాలను స్మరించుకున్నారు. డిఎస్‌పి పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అమరవీరుల త్యాగాలకు గుర్తుగా జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్‌పి టి వెంకటేశులు, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ ఏ శ్రీనివాస్, వెల్ఫేర్ ఆర్ఐ బి శ్రీకాంత్ నాయక్, అడ్మిన్ ఆర్ఐ ఎల్ మన్మథరావు, ఏ ఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు: ఎస్‌పి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

కోడి పందాలు, జూదం, పేకాట ఆడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ హెచ్చరించారు. సోమవారం జిల్లా ఎస్పీ కోడి పందాలు, జూదం, పేకాట వంటి వాటికి జిల్లా ప్రజలు దూరంగా ఉండాలని సూచించారు. ఎస్పీ ఆదేశాలతో గత నాలుగు రోజుల నుంచి జిల్లాలో నిరంతరంగా కోడి పందాలు, పేకాట స్థావరాలపై జిల్లా పోలీస్ అధికారులు దాడులు నిర్వహిస్తున్నారని అన్నారు. మొత్తం 10 ప్రదేశాలలో నిర్వహించిన దాడులలో మొత్తం 63 మందిని అదుపులోకి తీసుకుని రూ.1,46,620 సీజ్ చేశారు. వీటితో పాటుగా 3 ద్విచక్ర వాహనాలను, 8 సెల్‌ఫోన్ లను, 2 పందెం కోళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలపై పోలీసుల నిఘా ఉంటుందన్నారు. చట్ట విరుద్ధంగా కోడి పందాలు నిర్వహించినా, పేకాట ఆడినా చర్యలు తప్పవని అన్నారు. ఈ విషయాన్ని గమనించి పేకాట, కోడి పందాలకు దూరంగా ఉండాలని జిల్లా ప్రజలకు సూచించారు. కొంతమంది జూదాలకు అలవాటుపడి ఆర్థికంగా నష్టపోతున్నారని, వారి కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని, కుటుంబ సంబంధాలు దెబ్బతింటున్నాయని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా ప్రజలు ఇటువంటి వాటికి దూరంగా ఉండి సమాజంలో గౌరవ ప్రదంగా జీవించాలని కోరారు. ప్రజలకు అసాంఘిక కార్యకలాపాల గురించిన సమాచారం తెలిస్తే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ గానీ, ఎస్పీ బాపట్ల హెల్ప్‌లైన్ నెంబర్ 8333813228లకు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని జిల్లా ఎస్పీ తెలిపారు.

స్వాతంత్ర్య దినోత్సవం వైభవంగా నిర్వహించాలి: కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా



జిల్లా అధికారులతో సమీక్ష చేస్తున్న కలెక్టరు రంజిత్ బాషా

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పండుగ వాతావరణంలో వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టరు పి రంజిత్ బాషా తెలిపారు. స్పందన కార్యక్రమం సోమవారం స్థానిక స్పందన సమావేశ మందిరంలో జరిగింది. కలెక్టరు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు అర్జీల ద్వారా తమ సమస్యలను కలెక్టర్‌కు విన్నవించుకున్నారు. స్పందనలో 106 అర్జీలు నమోదయ్యాయి. తన పరిధిలోని వాటికి కలెక్టరు తక్షణమే పరిష్కార మార్గం చూపగా మిగిలిన వాటిని పరిశీలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జాతీయ పండుగను ఉత్సవంలా నిర్వహించాలని కలెక్టరు చెప్పారు. అభివృద్ధిని చాటిచెప్పేలా శకటాల ప్రదర్శన ఉండాలన్నారు. పోలీస్ కవాతు మైదానంలో జరిగే వేడుకలకు ఉదయం ఎనిమిది గంటలకే జిల్లా అధికారులు, ఉద్యోగులంతా హాజరు కావాలన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి కార్పొరేషన్ కార్యాలయాలు ఏర్పాటు చేయకపోవడం, అధికారులు అందుబాటులో లేకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు గ్రీవెన్స్ సెల్ కార్యక్రమం ప్రతి నెల 3వ శుక్రవారం కలెక్టరేట్లో నిర్వహిస్తామని కలెక్టరు ప్రకటించారు. ప్రభుత్వ నిబంధనలు అనుసరించి అన్ని హోదాలలో ప్రతిఏటా విధిగా పదోన్నతులు చేపట్టాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు సంతోషంగా విధులు నిర్వహించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతినెల మొదటి శుక్రవారం సంబంధిత శాఖల కార్యాలయాలలో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు.

వైఎస్ఆర్ ప్రమాద బీమా పథకంలో పెండింగ్ దరఖాస్తులు పరిష్కారానికి జిల్లా కలెక్టరు అధ్యక్షతన ప్రత్యేక కమిటీ ఏర్పాటయ్యిందని జిల్లా సంయుక్త కలెక్టరు సిహెచ్ శ్రీధర్ తెలిపారు. పెండింగ్‌లో ఉన్నవాటిని తక్షణమే పరిష్కరిస్తామని అన్నారు. వాహనమిత్ర పథకం దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రతిపాదనలు పంపాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె లక్ష్మీశివజ్యోతి, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మేతకు తోలుకెళ్లేందుకు దారి చూపాలని

5 వేల గొర్రెలతో ప్రదర్శన

ప్రజాశక్తి-కురిచేడు

గొర్రెలు, మేకలను మేత తోలుకెళ్లేందుకు దారి చూపాలని కోరుతూ కురిచేడు పంచాయతీ పరిధిలోని గొల్లపాలెంకు చెందిన పెంపకందారులు ఐదు వేల గొర్రెలతో సోమవారం ప్రదర్శన నిర్వహించారు. అనంతరం తహశీల్దారు కార్యాలయాన్ని సోమవారం ముట్టడించారు. ఈ సందర్భంగా గొర్రెలు, మేకల పెంపకం దార్లు మాట్లాడుతూ గ్రామ సర్వే నంబరు 77లో గతంలో ఉసుళ్ల దండుబాట ఉన్నట్లు తెలిపారు. ఆ బాట ద్వారా గొర్రెలు, మేకలను మేతకు తోలుకెళ్లేవారమని తెలిపారు. అయితే 2002లో 19 ఎకరాల అసైన్‌మెంట్ భూమిని గ్రామంలోని కొందరు పెత్తందారుల పేరుతో ప్రభుత్వం పట్టాలు ఇచ్చినట్లు తెలిపారు. పట్టాలు పొందిన పెత్తందారులు దండుబాటలో గొర్రెలు, మేకలను మేతకు తోలుకెళ్లకుండా తమను ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయం గురించి అనేకమార్లు రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేదన్నారు. ఇటీవల కురిచేడు పర్యటనకు వచ్చిన కలెక్టర్‌ను కలిసి సమస్యను వివరించినట్లు తెలిపారు. స్పందించిన కలెక్టర్ దారి సమస్యను పరిష్కరించాలని స్థానిక రెవెన్యూ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.



గొర్రెలతో ప్రదర్శన నిర్వహిస్తున్న పెంపకం దారులు

అయినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదన్నారు. అదేవిధంగా కనిగిరి ఆర్‌డిఒ కలిసి సమస్య వివరించిట్లు తెలిపారు. ఆర్‌డిఒ కూడా దారి సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అయినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత్యంతరం లేక తహశీల్దారు కార్యాలయాన్ని ముట్టడించినట్లు తెలిపారు. గొర్రెలు, మేకల కాపరుల ఆందోళనపట్ల స్పందించిన రెవెన్యూ అధికారులు సమస్యను జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించి జేసీ ఆ భూముల యొక్క వివరాలను నివేదిక రూపంలో తనకు అందజేయాలని అధికారులను ఆదేశించారు. 10 రోజుల్లో సమస్యను పరిష్కస్తామని హామీ ఇచ్చారు. దీంతో గొర్రెల,మేకల పెంపకందారులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో గొర్రెల, మేకల పెంపకందారుల జిల్లా కార్యదర్శి తోట తిరుపతిరావు, దర్శి డివిజన్ రైతు సంఘం కార్యదర్శి సందు వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు మువ్వా శ్రీనివాసులు, తెల్లమేకల ఆంజనేయులు, మువ్వా శ్రీను, రావులపల్లి గాలెయ్య బొరిగొర్ల పెద్ద గాలివెంకటయ్య తెల్లమేకల పుల్లయ్య, మువ్వా గిరిబాబు, బొరిగొర్ల పెద్దవెంకటయ్య పాల్గొన్నారు.

పాస్టర్ల సమావేశం

ప్రజాశక్తి-పెద్ద దోర్నాల

మండల పరిధిలోని ఐనముక్కల గ్రామంలో మండల పాస్టర్స్, సువార్తికుల సదస్సు పాస్టర్ బుట్టి అగస్టీన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సెక్రటరీ బుట్టి దిలీప్ కుమార్, మార్కాపురం జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ ఫౌండర్ మరియు డైరెక్టర్ బిషప్ రెవ.డాక్టర్ గుర్రంశేఖర్, బేతనీ బైబిల్ ఇనిస్టిట్యూట్ ప్రొఫెసర్ పి. శామ్యూల్, పాస్టర్స్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ సింగా యేసుదానం, ట్రెజరర్ కొండెపోగు డేవిడ్ రాజ్, పూర్ణకంటి జేమ్స్, సింగా ఏసన్న, ఎలకపాటి ప్రేమన్న యూనియన్ అడ్వయిజర్స్ చాట్ల గంగయ్య,రత్నాకర్ అశోక్ కుమార్, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

మండలాభివృద్ధికి సహకరించాలి : ఎంపిపి

ప్రజాశక్తి- కొత్తపట్నం

మండలాభివృద్ధికి అందరూ సహకరించాలని ఎంపిపి లంకపోతు అంజిరెడ్డి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి అంజిరెడ్డి అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. మండలంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో సమావేశంలో నీటి సమస్యపై మాత్రమే చర్చించారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ వంశీకష్ణ మాట్లాడుతూ జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కులాయి కలెక్షన్ ఇవ్వనున్నట్లు తెలిపారు. అందులో కోసం 33 పనులకు రెండు విడతలగా సుమారు 8. కోట్లు మంజూరైనట్లు



మాట్లాడుతున్న ఎంపిపి అంజిరెడ్డి

తెలిపారు. ఈ పాటికే 14 పనులు ప్రారంభించగా ఐదు పనులు పూర్తి దశకు చేరుకున్నట్లు తెలిపారు. ఎంపిపి లంకపోతు అంజిరెడ్డి మాట్లాడుతూ కొత్తపట్నం పంచాయతీ నేటికీ ఓ తీర్మానం కూడా ఇవ్వలేదన్నారు.అనంతరం నా భూమి- నా దేశం, నేలతల్లికి నమస్కారం, వీరులకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆళ్ల రవీందర్ రెడ్డి, ఎంపిడిఒ సుజాత, ఇఒఆర్‌డి బాల చెన్నయ్య, పంచాయతీ కార్యదర్శులు , ఎంపిటిసిలు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

ప్రజాశక్తి - టంగుటూరు

భారతదేశ సమగ్రాభివద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు తెలిపారు. ఆజాది కా అమత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఎంపిడిఒ కార్యాలయం వద్ద 'నా భూమి - నా దేశం' కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు భారతదేశ గొప్పతనాన్ని కీర్తిస్తూ గేయాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రత్నజ్యోతి, ఎంపిపి పటాపంజుల కోటేశ్వరమ్మ, ఇఒఆర్‌డి నర్రా జగదీష్ బాబు, ఎపిఎం పి.హనుమంతరావు, ఎంపిటిసిలు కొమ్ము ప్రభుదాసు, బొడ్డు వాసంతి, రవీంద్ర, శిఖా నిర్మల, వెలుగు కార్యాలయం సిబ్బంది, నాయకులు మల్లవరపు రాఘవరెడ్డి పాల్గొన్నారు. **అర్ధవీడు :** ఎంపిడిఒ కార్యాలయం వద్ద నా భూమి-నాదేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు మాట్లాడుతూ ప్రజలంతా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. భావితరాలకు మంచి నీరు, గాలి అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వెంకట్రావు, అర్ధవీడు సర్పంచి ఎం.వసంతమ్మ, ఎంపిడిఒ జగదీష్ పాల్గొన్నారు. **నాగులుప్పలపాడు :** మండల పరిధిలోని ఒమ్మెవరం, నాగులుప్పలపాడు, ఓబన్నపాలెం, చవట పాలెం, కనపర్తి గ్రామాల్లో డూమా ఆధ్వర్యంలో వసుధకు వందనం కార్యక్రమం నిర్వహించారు అనంతరం విశ్రాంత జవాన్లు



నాగులుప్పలపాడులో విశ్రాంత సైనికులకు సన్మానం

తాళ్ళూరి బాలయ్య, సూరిబోయిన రవి చంద్రారెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నలమలపు అంజమ్మ, నలమలపు కష్ణారెడ్డి, కొమ్మాలపాటి రాముడు, గండు వెంకట్రావు, బాలకష్ణ, పోలినేని కోటేశ్వరరావు, ఓబన్నపాలెం సర్పంచి పోలినేని వెంకటేశ్వర్లు, రమేష్ ,కాట్రగడ్డ శ్రీనివాసరావు,ఎంపిడిఒ జయమణి, ఎపిఒ రవిబాబు పాల్గొన్నారు. **కొనకొనమెట్ల :** మండలంలోని చినారికట్ల గ్రామంలో 'నా భూమి నా దేశం', అమరవీరులకు వందనం కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎంపిపి మోరబోయిన మురళీకష్ణ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సర్పంచి గోసుల వెలుగొండయ్య, ఎంపిటిసి ఉడుముల ధనలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **యర్రగొండపాలెం :** స్థానిక మార్కెట్ యార్డులో నాభూమి, నాదేశం, నేలతల్లికి నమస్కారం, వీరులకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ నాగేశ్వరావు. ఎఎంసి చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, జడ్‌పిటిసి చేదూరి విజయభాస్కర్, మండల మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, సర్పంచి రామావత్ అరుణా బాయి, నాయకులు నర్రెడ్డి వెంకటరెడ్డి, రాములు నాయక్, ఎపిఒ శైలజ, పాల్గొన్నారు. **శింగరాయకొండ :** ఆజాదీ కా అమత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నా భూమి, నా దేశం, నేల తల్లికి నమస్కారం, వీరులకు వందనం కార్యక్రమాన్ని బుంగబావి చెరువు వద్ద ఎంపిడిఒ షేక్ జమిఉల్లా, శింగరాయకొండ సర్పంచి తాటిపర్తి వనజ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఇన్‌ఛార్జి సెక్రటరీ ఆంజనేయులు, వార్డు సభ్యులు షేక్ ముజిబ్,షేక్ కరీం, పడిదపు రవి కుమార్, గంజి సుబ్బారావు, ఓలేటి రవి శంకర్ రెడ్డి, తన్నీరు తిరుపతమ్మ, ఎంపిటిసి షేక్ షకీలా, సచివాలయ సెక్రటరీ సుశీల, ఎపిఒ సుధాకర్ పాల్గొన్నారు. **చీమకుర్తి :** స్థానిక లిటిల్‌స్టార్ పాఠశాల ఆధ్వర్యంలో ఆజాదికా అమృత్ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వైసిపి అద్దంకి నియోజక వర్గ పరిశీలకులు మారం వెంకారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకారెడ్డి మాట్లాడుతూ దేశం కోసం ఎందరో మహానుభావులు ప్రాణ త్యాగాలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పా ండెంట్లు శ్రీనివాసరావు రజియా,ప్రిన్సిపల్ సత్యనారాయణ, ఉపాధ్యాయులు చిరంజీవి, మమత, సుజాత, శ్రీను, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష అట్టలు అందజేత

గిద్దలూరు రూరల్ : స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకొని వైసిపి నాయకుడు, సివిఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు చేరెడ్డి వెంకటేశ్వర రెడ్డి ఆర్థిక సహకారంతో గిద్దలూరు నియోజక పరిధిలోని కొమరోలు, గిద్దలూరు, రాచర్ల మండలాల్లో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పరీక్ష అట్టలు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు చేరెడ్డి జయరాం రెడ్డి , దిలీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మూడు వార్డులు ఏకగ్రీవం

గిద్దలూరు రూరల్ : మండలంలో మూడు పంచాయతీ వార్డులు ఏకగ్రీవ్రమైనట్లు ఎంపిడిఒ హేమలత తెలిపారు. తిమ్మాపురం గ్రామ పంచాయతీ 8 వ వార్డు మెంబర్‌గా టిడిపి అభ్యర్థి బోగాని ఆదిలక్ష్మమ్మ, గడికోట గ్రామ పంచాయతీ 1వ వార్డు మెంబరుగా టిడిపి అభ్యర్థి చాకలి చంటయ్య, నరవ గ్రామ పంచాయతీ 10 వ వార్డు మెంబరుగా వైసిపి అభ్యర్థి ఈదుల భూలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

వార్డు మెంబరు టిడిపి కైవసం

హనుమంతునిపాడు : మండల పరిధిలోని నందనవనం పంచాయతీ 6వ వార్డు మెంబరుగా టిడిపి బలపరిచిన అభ్యర్థి సూరిశెట్టి వెంకట శివన్నారాయణ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. ఈ సందర్భంగా సూరిశెట్టి వెంకట శివన్నారాయణ మాట్లాడుతూ తనకు వార్డు మెంబరుగా అవకాశం కల్పించిన టిడిపి కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతి రెడ్డి అభినందనలు తెలిపారు. వార్డు మెంబరుగా ఏకగ్రీవంగా ఎన్నికైన శివన్నారాయణకు పాశం వెంకటేశ్వర్లు, చీకటి వెంకటసుబ్బయ్య, గాయం రామిరెడ్డి, కందుల వెంకటసుబ్బారెడ్డి, మాజీ ఎంపిటిసి పెన్నా గురవయ్య, టిడిపి గ్రామ అధ్యక్షులు కావేటి కాశయ్య,పెంచికల రామకష్ణ అభినందనలు తెలిపారు.

నారాయణ స్వామి ఆలయ ఆదాయం రూ 1.81 లక్షలు

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణ స్వామి ఆలయ ఆదాయం రూ.1,81,783 వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి నారాయణరెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. దర్శన టికెట్లు అమ్మకం ద్వారా రూ.72,560, లడ్డూ ప్రసాదం అమ్మకం ద్వారా రూ.30,220, శాశ్వత అన్నదాన పథకం నిర్వహణకు విరాళాలు రూ. 1,139, ఆలయ మహాపాకారం నిర్మాణానికి విరాళాలు రూ.12,348, ఇతర విరాళాలు రూ 5,516 వచ్చినట్లు ఇఒ తెలిపారు.

'స్పందన'కు అధికారుల డుమ్మా

ప్రజాశక్తి- కొమరోలు

తహశీల్దారు కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పలువురు అధికారులు డుమ్మా కొట్టారు. కేవలం ముగ్గురు అధికారులు మాత్రం కార్యక్రమానికి హాజరయ్యారు. దీంతో అర్జీలు ఇచ్చేందుకు వచ్చిన ప్రజలు సంబంధిత అధికారులు లేకపోవడంతో నిరాశతో వెనుదిరిగారు.

43 పొగాకు బేళ్ల తిరస్కరణ

ఔజాశక్తి - టంగుటూరు.

రైతులు నాణ్యమైన పొగాకును బోర్డుకు తీసుకు రావాలని తద్వారా గిట్టుబాటు ధర లభిస్తుందని వేలం నిర్వహణాధికారి అట్లూరి శ్రీనివాసరావు తెలిపారు. టంగుటూరు, ఆలకూరపాడు, అనంతవరం, రావివారి పాలెం, వావిలేటిపాడు, జరుగుమల్లి, సాధువారిపాలెం గ్రామాలకు చెందిన రైతులు 1,276 బేళ్లను సోమవారం అమ్మకానికి తెచ్చారు. అందులో 1.228 బేళ్లు అమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 48 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ.276 , అత్యల్ప ధర రూ.160 నమోదైనట్లు ఎఎస్ శ్రీనివాసరావు పేర్కొన్నారు.